క్లుప్తంగా

ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ భాస్కర్



ఎంపీడీఓను సత్కరిస్తున్న సిబ్బంది

మునుగోడు : మునుగోడు ఎంపీడీఓగా విజయ్ భాస్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ విజయ్ భాస్కర్‌కు ఎంపీపీ కర్నాటి స్వామి, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, తిరుమలగిరి ఐకేపీ కేంద్రాన్ని మంగళవారం తహసీల్దారు పులి సైదులు తనిఖీ నిర్వహించారు. అనంతరం ధాన్యానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

మలేరియాపై అవగాహన

నార్కట్‌పల్లి : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మండల కేంద్రంలో మలేరియా వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సారా సుల్తానా, సీహెచ్‌ఓ బడుగు శ్రీరాములు, సిబ్బంది పద్మ, చంద్రకళ, శైలజ, గీతాంజలి, శేఖర్, స్వామిరాజ్ తదితరులు ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్‌లో భూనిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చర్లగూడెం గ్రామ భూనిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వల్లపు కేశవులుగౌడ్, నాగిళ్ల రాములు, ఎరుకల రాములు, కొండయ్య, యాదయ్య పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయాలి

నకిరేకల్ : ఈ నెల 28న జిల్లా కేంద్రంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబోయే నిరుద్యోగ దీక్షను జయప్రదం చేయాలని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కోరారు. నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట సుంకరబోయిన నర్సింహయాదవ్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాసా కరుణాకర్‌రెడ్డి, ఉన్నారు.

నర్సరీ పరిశీలన

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామ నర్సరీని మంగళవారం డీఆర్‌డీఏ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం తీరు, జీవామృతం తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని వైకుంఠధామం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీఏ శివకుమార్, కార్యదర్శి సిద్దేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్ పాల్గొన్నారు.

కొనసాగిన దీక్ష

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఏర్పాటుచేస్తున్న ఫార్మా కంపెనీ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం ఐదోరోజు కొనసాగింది. ఆ గ్రామ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసేషన్ అధ్యక్షుడు ఉమ్మెంతుల కొండయ్య, కార్యదర్శి బండమీది కృష్ణ, ముత్యాలు, సైదులు, సురేందర్, పోచయ్య, రాములు, కొండలు, లింగస్వామి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

నల్లగొండ రూరల్ : ఉమ్మడి జిల్లా నిరుపేద విద్యార్థులు ఉద్యోగ పోటీ పరీక్షలు రాసేందుకు ఉచితంగా శిక్షణ ఇస్తామని కేవీకే ఫౌండేషన్ చైర్మన్ కర్నాటి విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని వీఎంఆర్ లాజిక్స్ కోచింగ్ సెంటర్ ద్వారా గ్రూప్ 2,3,4 లో ఆన్‌లైన్ కోచింగ్ ఉచితంగా అందిస్తామన్నారు. నిరుద్యోగులు వీఎంఆర్ లాజిక్స్ యూట్యూబ్ చానల్‌లో కేవీకే ఫౌండేషన్ లింక్ క్లిక్ చేసి తమ వివరాలను పొందుపర్చాలని కోరారు. ఈ సందర్భంగా కేవీకే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దోసపాటి శ్రీనివాస్, కొలనుపాక రవికుమార్, పోలా జనార్దన్, రావిరాల వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, అలుగుబెల్లి శ్యాంసుందర్ రెడ్డి, పోలోజు నాగేందర్, సుంకరి రాజారాం, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

చిట్యాల : నల్లగొండలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జన జాతర ప్రచార కరపత్రాలను చిట్యాలలో మంగళవారం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శేపూరి సుదర్శన్, మండల అధ్యక్షుడు కొంపెల్లి అశోక్, బీఎస్పీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ పోకల ఎలిజబెత్, గ్యార శేఖర్, సీపీఐ నాయకుడు బొల్లూరి లింగయ్య, సీపీఎం నాయకుడు నారబోయిన శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకుడు బోడ శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల కృష్ణ, కేవీపీఎస్ నాయకుడు బొడ్డు బాబురావు, రజక సంఘం నాయకుడు ఐతరాజు యాదయ్య పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు

- నల్లగొండ, నకిరేకల్, మునుగోడులో బీఆర్‌ఎస్ ప్లీనరీలు
- పార్టీ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యేలు కంచర్ల, చిరుమర్తి, కూసుకుంట్ల



నల్లగొండలో నిర్వహించిన ప్లీనరీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల



నకిరేకల్ : ప్లీనరీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మునుగోడు : ప్లీనరీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నకిరేకల్ : ప్లీనరీలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు రూ.12 లక్షల కోట్లు మాఫీ చేసిందని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధుల సభ, ప్లీనరీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రూ. 1200 కోట్లతో నల్లగొండను అభివృద్ధి చేస్తున్న ఘనత భూపాల్‌రెడ్డికి దక్కిందని, మరోసారి భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరానికి దీటుగా ఇక్కడ కూడా ట్యాంక్ బండ్ నిర్మాణం, నీలగిరి కళాభారతి, వల్లభరావు చెరువు వద్ద నెక్లెస్ రోడ్డు, జంక్షన్ల నిర్మాణం, రహదారుల విస్తరణ, ఐటీ హబ్, మెడికల్ కాలేజీ నిర్మాణం, ఎన్జీ కాలేజీలో కొత్త భవన నిర్మాణం, ప్రజల కోసం పార్కులను అభివృద్ధి చేశామని తెలిపారు. మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు తనను మరోమారు ఆశీర్వదించి అండగా ఉండాలని కోరారు. అనంతరం 9 తీర్మానాలను చదివి వినిపించారు. ముందుగా ఫంక్షన్ హాల్ వద్ద బీఆర్‌ఎస్ జెండాను కంచర్ల భూపాల్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు నిరంజన్‌వలీ, జి. వెంకటేశ్వర్లు, పంకజ్‌యాదవ్, కరీంపాషా, బోనగిరి దేవేందర్, అబ్బగోని రమేష్‌గౌడ్, అభిమన్యు శ్రీనివాస్, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీదే మళ్లీ అధికారం

నకిరేకల్ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి రాబోతుందని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ జెండా ఆవిష్కరించి ర్యాలీగా స్థానిక ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ నియోజకవర్గ ప్లీనరీలో ఎంపీ బడుగుల మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాబోయే ఎన్నికల్లో మళ్లీ అందరి ఆశీస్సులతో విజయం సాధించబోతున్నారని అన్నారు.

దేశానికి ఆదర్శం కేసీఆర్ పాలన
– ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ ప్రతినిధులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ప్లీనరీలో ఆమోదించారు. ఈ సమావేశంలో గొర్రెల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర నేత చింతల సోమన్న, వివిధ మండలాల మార్కెట్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, మండల శాఖ అధ్యక్షులు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఆదిమల్లయ్య, మాద ధనలక్ష్మీ, పున్న లక్ష్మీ, బలరాం, స్వర్ణలత, కోలం సునీత, కన్నెబోయిన జ్యోతి, రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ప్రగడపు నవీన్‌రావు, యల్లపు రెడ్డి సైదిరెడ్డి, మారం వెంకట్‌రెడ్డి, ఏడుకొండలు, కరుణాకర్‌రెడ్డి, అయిలయ్య, ఉదయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలి

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని నకిరేకల్‌లోని పన్నాలగూడెంలో వేముల వీరేశం ఆధ్వర్యంలో ప్లీనరీ నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను వీరేశం ఎగురవేశారు. అనంతరం అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, యానాల లింగారెడ్డి, కొండ వెంకన్నగౌడ్, నకిరేకంటి నరేందర్, బొజ్జ సుందర్, చెవుగోని రజితశ్రీను, పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి, యాసారపు లక్ష్మీ వెంకన్న, గడుసు శంకర్‌రెడ్డి, మాద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

మునుగోడు : రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం మునుగోడులోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి ప్లీనరీలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మునుగోడును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారన్నారు. ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా అమలు చేస్తూ గ్రామాల్లో సీసీ రోడ్లు, చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రితో పాటు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించామన్నారు. అనంతరం పార్టీ ఆదేశాల మేరకు తొమ్మిది తీర్మానాలను ప్రవేశపెట్టగా వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. తెలంగాణ అమర వీరుల ఆత్మ శాంతికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, మన ఊరు–మన బడి ప్రణాళిక చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, జెల్లా మార్కొండయ్య, డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, మునగాల నారాయణరావు, పల్లె రవికుమార్, ఎంపీపీలు కర్నాటి స్వామి, ఉమాదేవి, మోహన్‌రెడ్డి, పల్లె కళ్యాణి, శ్వేతారెడ్డి, జెడ్పీటీసీలు పాశం సురేందర్ రెడ్డి, ఏవీ రెడ్డి, చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బండా పురుషోత్తం రెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ తెలంగాణలో చేరనున్న సుంకరి భిక్షంగౌడ్

నల్లగొండ : పీఆర్‌టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ బుధవారం తన అనుచరులతో కలిసి పీఆర్‌టీయూ తెలంగాణలో చేరుతున్నట్లు తెలిపారు. నల్లగొండలోని లక్ష్మీగార్డెన్‌లో జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులతోపాటు రాష్ట్ర కార్యవర్గం హాజరవుతున్నారని భిక్షంగౌడ్ తెలిపారు.

షర్మిల అరెస్ట్‌పై నిరసన

మర్రిగూడ : వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అరెస్ట్‌ను నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల వస్త్రం ధరించి మౌన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వనమాల ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షుడు మహమ్మద్ వహీద్, ముదిగొండ శ్రీకాంత్, ధనుంజయ, వెంకటయ్య, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

రామగిరి(నల్లగొండ) : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిప్పర్తి మార్కెట్ యార్డులో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డుల్లో హమాలీ కార్మికులకు కనీస వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చెనగోని యాదయ్య, నాగయ్య, జానయ్య, కిరణ్, సంపత్, లింగయ్య, మస్తాన్, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రైమరీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ సురిగి మణెమ్మ రమేష్‌గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, పీఓ కీర్తిప్రియ, మీనయ్య, రాఫెల్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో వీఓఏల నిరసన



తిప్పర్తిలో నిరసన తెలుపుతున్న వీఓఏలు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తిలో వీఓలు చేస్తున్న సమ్మె మంగళవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీఓఏలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మన్నెం భిక్షం, గండమళ్ళ రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ గణేశ్, వీఓఏలు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాలలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శేపూరి సుదర్శన్, మండల అధ్యక్షుడు కొంపెల్లి అశోక్, బీఎస్పీ నాయకులు గ్యార మారయ్య, పోకల ఎలిజబెత్, గ్యార శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల కృష్ణ, ఎరసాని గోపాల్, కేవీపీఎస్ నాయకులు బొడ్డు బాబురావులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షురాలు ఏదుళ్ళ లక్ష్మీ, కార్యదర్శి గుడిసె సువర్ణ పాల్గొన్నారు.

చండూరు : వీఓఏలు చండూరులో చేపట్టిన సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీఓఏలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నేరెళ్ళ ప్రభుదాస్, ఉపాధ్యక్షుడు కడారి సైదులు, అన్నెపాక శంకర్, మాణిక్యం మద్దతు తెలిపారు.

కేతేపల్లి : కేతేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలుకళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తండు సుమీల, ఏడాకుల సంధ్య, ప్రధాన కార్యదర్శి కాడంగి వీరభద్రయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో వీఓఏలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు బొట్ట శివకుమార్, వీఓఏల మండల అధ్యక్షురాలు రంగినేని చంద్రకళ, కార్యదర్శి గంటా మంజుల పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు సమ్మెకు మద్దతు ప్రకటించారు.

నేడు విద్యాసదస్సు

నల్లగొండ : ట్రస్మా ఆధ్వర్యంలో బుధవారం విద్యాసదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోడి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విద్యాసదస్సులో అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, డీఈఓ భిక్షపతి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పన్నాల పాపిరెడ్డి, గున్నా రాజేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో యానాల ప్రభాకర్ రెడ్డి, జీవీరావు, చెన్నయ్యగౌడ్, అజీజ్, అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, నర్సింహ, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగిన పాదయాత్ర

మర్రిగూడ : ఫ్లోరైడ్ రక్కసి కోరల్లో చిక్కుకున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు ప్రాజెక్టుల కోసం ఇంకెన్నాళ్లు వేచి చూడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పాలకులను ప్రశ్నించారు. మునుగోడు సమగ్రాభివృద్ధికి సాగుతున్న పాదయాత్ర మంగళవారం తిరగండ్లపల్లి, యరగండ్లపల్లి, కొండూరు, మర్రిగూడ గ్రామాల్లో మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్ నుంచి శాశ్వత విముక్తి పొందాలంటే ప్రాజెక్టుల ద్వారా తాగునీరు అందించాలన్నారు. ఆర్.అంజాచారి, కె.శ్రీనివాస్, డి.గాలయ్య, గురిజ రామచంద్రం, బొలుగూరి నరసింహ, ఈర్పాటి వెంకటేశం, ఈదుల భిక్షంరెడ్డి, కల్లెం యాదగిరిరెడ్డి, బూడిద సురేష్, ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్, కొన్రెడ్డి గిరి, కొమురయ్య, సంజీవ, సురేష్, నరసింహ, రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

పౌల్ట్రీ షెడ్ల నిర్మాణంలో జిల్లాకు ప్రత్యేక స్థానం

నార్కట్‌పల్లి : పౌల్ట్రీ షెడ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి మండలం బాజకుంట గ్రామంలో దళిత బంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో దళిత బంధు పథకం కింద 28 పౌల్ట్రీ ఫారాలు నిర్మించారని తెలిపారు. అందులో భాగంగా బాజకుంట గ్రామంలో 10 పౌల్ట్రీ షెడ్లు నిర్మించారని అన్నారు.

మాజీ కౌన్సిలర్ మృతి

నల్లగొండ టూటౌన్ : బీజేపీకి చెందిన మాజీ కౌన్సిలర్ చింతల సుజాత మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆమె 1999 లో జరిగిన నీలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. అప్పటినుంచి బీజేపీలో ముఖ్య నాయకురాలిగా కొనసాగుతున్నారు. పలువురు బీజేపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, బీసీ సంఘాల నాయకులు సుజాత మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ కౌన్సిలర్లు బండారు ప్రసాద్, బొజ్జ మల్లిక నాగరాజు, రావిరాల పూజిత వెంకట్, కంకణాల లక్ష్మమ్మ, గుర్రం ధనలక్ష్మి వెంకన్న, దాసరి గోపమ్మ తదితరులు ఉన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి కాంట్రాక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ రోడ్డులో రహదారి విస్తరణ, డ్రైనేజీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుట్‌పాత్, డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేసేలా పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

ఊరూరా ఎగిరిన బీఆర్‌ఎస్ జెండా



నల్లగొండలో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి



కనగల్‌లో..



నార్కట్‌పల్లి మండల కేంద్రంలో..



చిట్యాలలో..

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని 48 వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. 17వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి బీఆర్‌ఎస్ జెండా ఎగురవేశారు. అదేవిధంగా 47వ వార్డులో వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఇతర వార్డుల్లో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు పండుగ వాతావరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ఖయ్యూంబేగ్, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, మారగోని నవీన్‌కుమార్, పున్న గణేశ్, గోగుల శ్రీనివాస్, పూజిత శ్రీను, మారగోని భవాని గణేశ్, సమి, మాతంగి సత్యనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, యామ కవిత దయాకర్, ప్రదీప్‌నాయక్, నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీం, మోహన్‌బాబు పాల్గొన్నారు.

కనగల్ : మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు వద్ద బీఆర్‌ఎస్ పార్టీ జెండాను మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ ఆవిష్కరించారు. ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, బోయపల్లి జానయ్య సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని ప్రతి గ్రామంలో జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ జెండాను పార్టీ పట్టణ అధ్యక్షుడు దోపసాటి విష్ణుమూర్తి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు, వేర్వేరుగా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీలు ముత్తయ్య, రాజిరెడ్డి, పావని, చిరుమర్తి యాదయ్య, వాజీద్, అశోక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు మెడబోయిన శ్రీనివాస్, రామకృష్ణ, సర్పంచ్‌లు బాలకృష్ణ, భద్రాచలం, పుష్పలత, స్రవంతి, వరలక్ష్మి, కొత్త నర్సింహ, సతీష్, మధు, మాధవి, సరిత, ఇందిర, స్వామి, మల్లేశం, అజీజ్, చంద్‌పాషా, భిక్షపతి, నరేష్, వెంకన్న, మహేష్, సర్పంచ్‌లు కొండయ్య, రాజు, మాజీ సర్పంచ్‌లు స్వామి, అచ్చాలు, వేముల నర్సింహ, సత్తయ్య, పశుపతి, మట్టిపల్లి శ్రీనివాస్, కనకయ్య, వెంకన్న, లింగస్వామి, నర్సింహ, సాగర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చిట్యాల : బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు జెండా ఎగురవేశారు. చిట్యాలలోని భువనగిరి రోడ్డులో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, పోలీస్‌స్టేషన్ చౌరస్తాలో మండల మాజీ అధ్యక్షుడు కాటం వెంకటేశం వేర్వేరుగా పార్టీ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, సర్పంచ్‌లు బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్, మర్రి జలంధర్‌రెడ్డి, కక్కిరేణి బోందయ్య, ఉయ్యాల సత్తయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు అర్రూరి శ్రీశైలం, ఉయ్యాల నాగరాజుగౌడ్, పంతంగి మదనాచారి, నాయకులు అద్దెల లింగారెడ్డి, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, మోహన్, గోపగోని నర్సింహ, గోలి గణేశ్, అంతటి వెంకటేశం, రఘుమారెడ్డి, రమేష్, నరేష్, సుందర్, అశోక్ పాల్గొన్నారు.

కేతేపల్లి : బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం నకిరేకల్‌లో నియోజకవర్గ స్థాయి ప్లీనరీకి తరలి వెళ్లారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని ప్రతి గ్రామంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుర్రం సైదులు, ఎంపీటీసీలు ఫోరం మండల అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గుండగోని రాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, వట్టిపల్లి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొంపెల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, ఎడ్ల కాశయ్య, ఇడెం లక్ష్మయ్య, ఎడ్ల నరసింహ, బండి నగేష్, పందుల రవి, లింగస్వామి, నగేష్ రవి, కొంపెల్లి నాగరాజు, వెంకటయ్య, భాస్కర్, మల్లయ్య పాల్గొన్నారు.

చండూరు : బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని చండూరు, గట్టుప్పల మండలాల్లో మంగళవారం పార్టీ జెండాలను ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు ఆవిష్కరించారు. అనంతరం భారీ ర్యాలీలతో ప్లీనరీకి తరలివెళ్లారు. చండూరులో మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, చిలుకూరి రాధిక, ముడిగ ఎర్రన్న , లతీఫ్ పాషా ఉన్నారు.



గట్టుప్పల : అంతంపేటలో



కట్టంగూర్ : ముత్యాలమ్మగూడెంలో..



మర్రిగూడ : మండల కేంద్రంలో ..



కేతేపల్లిలో..

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే మేడే వారోత్సవాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన మేడే సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సలీం, సాగర్ల యాదయ్య, దండెంపల్లి సత్తయ్య, సైదాచారి, సుందరయ్య, గంజి నాగరాజు, కత్తుల యాదయ్య, అవురేశి మారయ్య, వెంకన్న, మల్లయ్య, శ్రీశైలం, యాదగిరి, గరువయ్య, పాక లింగయ్య, మన్నె శంకర్, నర్సింహ, సంజీవ, లింగయ్య, లక్ష్మమ్మ, చంద్రకళ, జాని తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్

మునుగోడు : బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశానికి హాజరుకానున్న మంత్రి జగదీశ్‌రెడ్డిని అడ్డుకుంటారనే సమాచారంతో బీఎస్పీ, బీజేపీ నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో బీజేపీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, పోతే రాజు, బీఎస్పీ నాయకులు పందుల సురేష్, వెంకన్న, హరీశ్ తదితరులు ఉన్నారు.